

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

మధిర పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి పోటీలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారు. కళాశాల విద్యా కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి జిజ్ఞాస పోటీలకు ఈ కళాశాల విద్యార్థులు 'జానపద కళారూపాలు- జాతరలు' అంశంపై తెలుగు అధ్యాపకురాలు డా.ఎస్.ఇందిర పర్యవేక్షణలో ప్రాజెక్టు రూపొందించారు. కళాశాల విద్యార్థులు షేక్ షారుఖ్‌ఖాన్, బి.సతీష్, టి.శ్యాం, డి.శ్రీను, ఆర్‌వీఎం రాజు ప్రాజెక్టును రూపొందించారు. వీరిని సోమవారం ప్రధానాచార్యులు ఏఎల్ఎన్ శాస్త్రి, వైస్ ప్రిన్సిపల్ కె.రవికుమార్, అధ్యాపకులు అభినందించారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక



**రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు**

**మధిర:** మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి జిజ్ఞాస స్టడీ ప్రాజెక్ట్ పోటీలకు ఎంపికయ్యారు. మధిర మండల జానపద కళారూపాలు – జాతరలు అనే అంశంపై తెలుగు అధ్యాపకురాలు డాక్టర్ శీలం ఇందిర పర్యవేక్షణలో ప్రాజెక్టును రూపొందించారు. కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ వారు రాష్ట్రంలోని అన్ని డిగ్రీ కళాశాలల నుంచి వివిధ అంశాలపై వచ్చిన ప్రాజెక్టులను పరిశీలించి ఉత్తమ ప్రాజెక్టులను ఎంపిక చేస్తారు. దీనిలో భాగంగా మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టు ఉత్తమ ప్రాజెక్టుగా ఎంపికైంది. ఈ పోటీలకు ఎంపికైన వారిలో షేక్ షారుక్ ఖాన్, బి.సతీష్, టి.శ్యామ్, డి.శ్రీను, రాజు ఉన్నారు. ఈ విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ ఏఎల్ఎస్ శాస్త్రి, వైస్ ప్రిన్సిపాల్ కె.రవికుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

# సత్తుపల్లిలో పోలీసుల

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు



మధిర మార్చి 17 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు కమిషనర్ కళాశాల విద్య వారు నిర్వహించే రాష్ట్రస్థాయి జిజ్ఞాస స్టడీ ప్రాజెక్టు పోటీలకు ఎంపికయ్యారు.మధిర మండల జానపద కళారూపాలు జాతరలు అనే అంశం మీద ప్రాజెక్టును తెలుగు అధ్యాపకురాలు డా. శీలం.ఇందిర పర్యవేక్షణలో షేక్.షారుఖ్ ఖాన్, బి.సతీష్, టి .శ్యామ్, డి . శ్రీను, ఆర్.వీ.ఎం .రాజు రూపొందించగా వారు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ ఏ.ఎల్. ఎన్.శాస్త్రి, వైస్ ప్రిన్సిపాల్ కె.రవికుమార్ అభినందించారు.

# రాష్ట్రస్థాయి జిజ్ఞాస పోటీలకు మధిర విద్యార్థులు

మధిర, మార్చి 18: మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి జిజ్ఞాస స్టడీ ప్రాజెక్టు పోటీలకు ఎంపికయ్యారు. మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న షేక్ ఫారూక్‌ఖాన్, బీ సతీష్, టీ శ్యామ్, డీ శ్రీను, ఆర్‌వీఎం రాజు 'జానపద కళారూపాలు- జాతరలు' అనే అంశంమీద ప్రాజెక్టును రూపొందించారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈసందర్భంగా సోమవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ ఏఎల్ఎన్ శాస్త్రి, వైస్ ప్రిన్సిపాల్ కె రవి కుమార్ తదితరులు అభినందించారు.